క్లుప్తంగా

గుడిని తొలగించొద్దు

ఆలేరురూరల్ : రైల్వే అండర్‌పాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డులో ఉన్న ఈల గౌరమ్మదేవి గుడిని తొలగించొద్దని కనుకదుర్గ, బిడారీ మైసమ్మ శినాగుల సంఘం, కాలనీవాసులు కోరారు. ఈమేరకు శనివారం ఆలేరు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గొంగిడి సునీతకు వినతిపత్రం అందజేశారు. వారిలో సోమలక్ష్మి, భవాని, లక్ష్మి, సుజాత, పెద్దమ్మ, ఆండాలు, ప్రశాంతి, రేణుక, వెంకటేష్, రాములు, గణేష్, రవి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

అడ్డగూడూరు : మండల పరిధిలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, చౌళ్లరామారం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో రాంచకొండ యాదాద్రి భువనగిరి కళాబృందం జోన్ ఇన్‌చార్జ్ బండ్ల కృష్ణ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, 100 కాల్, సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, రూప, సరిత, పోలీస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చుట్టూ రూ.8 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు దేవాలయ అభివృద్ధి కమిటీ పక్షాన ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, కమిషనర్ సి.శ్రీకాంత్, మున్సిపాలిటీ ఎన్విరాల్‌మెంట్ అధికారి శ్రావణ్, కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కౌన్సిలర్ సామల మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తంతరపల్లి రమేశ్, తంతరపల్లి శ్రీనివాస్, బండి మహేశ్, సామల రాజిరెడ్డి, పిసాటి నర్సింహారెడ్డి, సద్దుపల్లి మహేందర్‌రెడ్డి, చెర్కు పాండు, కన్నె అయిలయ్య, తంతరపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం) : ఆత్మకూరు(ఎం) మండలంలోని రాఘవాపురానికి చెందిన తొర్పునూని శ్రీశైలం గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడడంతో గాయపడ్డాడు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు మంజూరైన రూ.15వేల ఆర్థికసాయాన్ని బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి యాదయ్య శనివారం అందజేశారు.


మైనారిటీలకు ప్రాధాన్యం పెంచాలి

రాజాపేట : కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాల్లో మైనారిటీలకు ప్రాధాన్యత పెంచాలని కోరుతూ శనివారం ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్‌కు మండల మైనారిటీలు వినతిపత్రం అందజేశారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి కేవలం ఒక్కరికి మాత్రమే యూనిట్ ఇవ్వడం సరికాదన్నారు. వారిలో మైనారిటీ నాయకులు తయ్యబ్ అలీ, కలీమ్, జహంగీర్, అష్వా, హుస్సేన్, సాదుల్లా, మౌలానా ఉన్నారు.

బునాదిగాని కాల్వ పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) : మండల పరిధిలో సర్వేపల్లి నుంచి పుల్లాయిగూడెం వరకు చేపట్టిన బునాదిగాని కాల్వ పనులను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు సాగునీరును అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సొంత నిధులతో బునాదిగాని కాల్వ పనులను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట రైతుబంధు జిల్లా సభ్యుడు కోరె భిక్షపతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్ గౌడ్, నాయకులు ఉన్నారు.

బట్రాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సంపత్ రాజ్



ఎన్నికైన నూతన కార్యవర్గం

తుర్కపల్లి : బట్రాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా తుర్కపల్లి మండలానికి చెందిన దేవరాజు సంపత్ రాజ్ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దేవరాజు నాగేశ్వరరావు, సతీష్ రాజు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని ఉదయ్‌రాజ్, సహాయ కార్యదర్శిగా ప్రతికంఠం గౌడ్ రాజ్, కృష్ణం రాజు, కోశాధికారి రామరాజుతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

బోర్డులు పెట్టి వదిలేశారు!

- వలిగొండ మండలంలో అసంపూర్తిగా క్రీడాప్రాంగణాలు
- 7 గ్రామాల్లోనే పూర్తి
- కొన్ని గ్రామాల్లో ఇప్పటివరకు చేపట్టని స్థల సేకరణ



లోతుకుంటలోని క్రీడాప్రాంగణం

వలిగొండ : గ్రామాల్లో క్రీడానైపుణ్యం ఉన్న యువకులను ప్రోత్సహించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఈమేరకు గ్రామాల్లో అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించింది. వలిగొండ మండలంలో 37 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు లోతుకుంట, వెల్వర్తి, దాసిరెడ్డిగూడెం, నాతాళ్లగూడెం, దుప్పెల్లి, మాందాపురం, వేములకొండ గ్రామాల్లో మాత్రమే ఏర్పాటు చేశారు. అక్కడ కూడా కొన్ని పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో అసలే ఏర్పాటు చేయలేదు. పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయకపోగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో కోర్టులు ఏర్పాటు చేయలేదు. కొన్ని గ్రామాల్లో స్థల సేకరణ కూడా చేపట్టలేదు. క్రీడా ప్రాంగణంలో యువకులు వ్యాయామం చేసే పరికరాలు సమకూర్చాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. త్వరగా క్రీడాప్రాంగణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని క్రీడాకారులు కోరుతున్నారు.

పూర్తి స్థాయి వసతులు కల్పించాలి



క్రీడాప్రాంగణాల్లో పూర్తి స్థాయిలో క్రీడా కోర్టులు, యువతకు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. క్రీడలకు అనువైన ప్రాంగణంగా అన్ని వసతులు కల్పించాలి.

– నాగేల్లి రాము, వెల్వర్తి

స్థల సేకరణ పూర్తికాగానే ఏర్పాటు చేస్తాం



వలిగొండ మండలంలోని 7 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తి చేశాం. మిగిలిన గ్రామాల్లో రెవెన్యూ అధికారులు క్రీడా ప్రాంగణాలకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తిస్తున్నారు. స్థల సేకరణ పూర్తయిన వెంటనే మిగతా గ్రామాల్లో వ్యాయామ పరికరాలతో కూడిన క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేస్తాం.

– గీతారెడ్డి, ఎంపీడీఓ

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రామన్నపేట అభివృద్ధికి అధికమొత్తంలో నిధులు ఖర్చు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోతరాజు సాయి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, కోఆప్షన్ మెంబర్ ఆమేర్, నాయకులు బద్దుల రమేష్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, దండుగల సమ్మయ్య పాల్గొన్నారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

అడ్డగూడూరు : ఓ మహిళకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. అడ్డగూడూరు మండలంలోని చౌళ్లరామారం గ్రామానికి చెందిన చిలుక బాబి పురుటి నొప్పులతో బాధపడుతుండగా 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది సదరు మహిళను తమ వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది తమ వాహనాన్ని పక్కన నిలిపి సాధారణ కాన్పు చేశారు. మహిళ బాబుకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డలను సూర్యాపేటలోని మాతా శిశు ఆస్పత్రికి తరలించారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్



చౌటుప్పల్‌లో పట్టుబడిన వాహనాలు

చౌటుప్పల్ : వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుంటే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ విజయ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని, నంబర్స్ తొలగించిన 48 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని జరిమానా విధించారు. గత 20రోజుల వ్యవధిలో 420 వాహనాలను గుర్తించి జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్సై జానయ్య, ఏఎస్ఐ ఇద్దయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట : రిజిస్ట్రేషన్ పత్రాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ సైదులు పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు, పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఎస్సైలు మహేష్, శ్రీనివాస్, శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



భక్తులకు అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్

యాదగిరిగుట్ట : అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, శ్రీ ఆంజనేయ నృసింహ రామేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు కలకుంట్ల బాల్‌నర్సయ్య గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్లపల్లిలో గత పురాతన శ్రీఆంజనేయ నృసింహ రామేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం అమావాస్య సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన పొద్దుటూరి నర్సింగరావు 500 మంది భక్తులు, స్థానికులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు ముక్కెర్ల కొమురయ్య, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి నర్సింహగౌడ్, సహాయ కార్యదర్శి ఆరె వెంకటేష్, కోశాధికారి గార్లపాటి వెంకటేశ్‌గుప్త, సలహాదారులు తదితరులున్నారు.

విద్యార్థులు నీతి పద్యాలను ఆచరణలో పెట్టాలి



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

భువనగిరి : విద్యార్థులు నీతి పద్యాలను ఆచరణలో పెట్టడం వల్ల మంచి పౌరులుగా తయారవుతారని భువన భారతి సాహిత్య, సాంస్కృతిక ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు గడ్డం నర్సింహారెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో శనివారం సంస్థ ఆధ్వర్యంలో పద్యధారణ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల్లో ధారణ శక్తి తగ్గిపోయిందని, దీనిని పెంపొందించుకునేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులచే నీతి పద్యాలను ధారణ చేసే విధంగా కృషి చేయాలన్నారు. బాగాయత్ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో వచ్చిన వారికి నగదు ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. అనంతరం పద్యధారణ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు సీతారాములు, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి రేకం ఆనందం, పట్టణ అధ్యక్షుడు తాడూరి కిష్టయ్య, ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్‌రావు, నర్సిరెడ్డి, లక్ష్మీనారాయణ, మెరుగు సదానందం పాల్గొన్నారు.

వక్ఫ్ భూములు పరిరక్షించాలి



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న ముస్లిం సంఘాల నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల వక్ఫ్ భూములను పరిరక్షించాలని ముస్లిం ఆవాజ్ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లా నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు ప్రజాసంఘాలతో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే గొంగిడి సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో సర్వే నంబర్ 1646, 1647 లో గల 13 ఎకరాల 38 గుంటల వక్ఫ్ బోర్డు భూమిని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులకు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూమి విషయంలో హైకోర్టు తీర్పు అనుకూలంగా ఉన్నప్పటికీ అమలు చేయడంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, ఎండీ సలీం, ఎజాజ్, జైనుద్దీన్, సయ్యద్ మజర్, జూరంటి పాల్, బద్రుద్దీన్, రసూల్, ఖలీల్, ఉస్మాన్, ఇమ్రాన్, అక్బర్, పాషా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

→ **మైనార్టీ రుణాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు**

మోత్కూరు : మైనార్టీ రుణాలకు సంబంధించి శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 10 గ్రామ పంచాయతీలకు సంబంధించిన మైనార్టీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 25 దరఖాస్తులకుగాను 20 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు. ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంకు అధికారులు అభ్యర్థులతో ఇంటర్వ్యూలను నిర్వహించి దరఖాస్తులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రవూఫ్‌అలీ, ఎస్‌బీఐ మేనేజర్ సురేందర్, ఏపీజీవీబీ మేనేజర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

→ **కారోబార్, బిల్ కలెక్టర్ల సమావేశాన్ని విజయవంతం చేయాలి**

వలిగొండ : సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఈ నెల 23న నిర్వహించనున్న కారోబార్, బిల్ కలెక్టర్ల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన వెంకటేశం కోరారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో కారోబార్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంటిపల్లి వెంకటేశం, పోలేపాక రాజు, కుసంగి రమేష్ కుమార్, మల్లేశం, అశోక్, సూరారం మధు, వనగంటి ఆంజనేయులు, చంద్రగిరి రాము, బండారి పాండు పాల్గొన్నారు.

→ **చిత్రలేఖనం పోటీలు**

భువనగిరి : పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు నేతృత్వంలో స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు పరీక్ష ఒక పండుగ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 19 పాఠశాలలు, 8 కళాశాలలకు చెందిన 215 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌వీడీ నాగేశ్వర్‌రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, విజయభాస్కర్‌రెడ్డి, సత్తయ్య, నీలం రమేష్, ఉపేందర్, కౌన్సిలర్ బలరాం, మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మహమూద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ **పరీక్షా పే చర్చను జయప్రదం చేయాలి**

వలిగొండ : వలిగొండలో 23వ తేదీన నిర్వహించనున్న పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాముకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బాధ్యులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. వారిలో దంతురు సత్తయ్య, రాచకొండ కృష్ణ, మారోజు అనిల్ కుమార్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

→ **నిధులు కేటాయించాలి**

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో 10 శాతం విద్యకు, 6శాతం వైద్యానికి నిధులు కేటాయించాలని పౌర స్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కాచరాజు జయప్రకాశ్‌రావు కోరారు. నిధులు కేటాయింపు కోసం శనివారం పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో భాస్కర దామోదర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, గీత, రాంచంద్ర, మొహినోద్దీన్ ఉన్నారు.

→ **విద్యార్థులకు బ్యాగుల అందజేత**

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని గంజ్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం యువ టీం ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. మొత్తం 410 మంది విద్యార్థులకు బ్యాగులను అందించినట్లు యువ టీం కన్వీనర్ సూదగాని రాజు తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రమూర్తి, పాశం కృష్ణమూర్తి, శ్రీనివాస్, పోత్నక్ సన్నీ, పట్నం ప్రణయ్, సాయి, వరుణ్ ఉన్నారు.

→ **క్రీడా దుస్తులు పంపిణీ**

రాజాపేట : ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందని తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, హైదరాబాద్‌కు చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ కృష్ణవేణి అన్నారు. రాజాపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం వారు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, పీడీ గవ్వల రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



బొమ్మలరామారం : వృద్ధురాలికి కంటి అద్దాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



వలిగొండ : ఎంపీపీ రమేష్‌కు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బొమ్మలరామారం : ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి కోరారు. బొమ్మలరామారంం మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం ఆయన కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్‌గౌడ్, ఎంపీటీసీ అనిత, ప్యాక్స్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు పోలగోని వెంకటేష్‌గౌడ్, నాయకులు మోకు మధుసూదన్‌రెడ్డి, మన్నె శ్రీధర్, కొండోజు మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు, సర్పంచ్ వస్పరి పారిజాత మహేశ్ కోరారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రశాంత్, మండల వైద్యాధికారి యాదగిరి, శ్రీవాణి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం సర్పంచ్ యాదయ్య కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి, మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, వైద్యులు డాక్టర్ హేమంత్‌కుమార్, నిరోషా, సీపీఎం నాయకులు గుండు వెంకటనర్సు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కటపెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం జాలు కాల్వలో కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ మద్దెల సందీప్,వాకిటి అనంతరెడ్డి, నరేందర్ రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని బాబులానాయక్ తండాలో కంటివెలుగు శిబిరాన్ని శనివారం ఎంపీపీ భూక్యా సుశీల, జెడ్పీ వైస్ చైర్మన్ బిక్కునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్యామ్ సుందర్, ఎంపీడీఓ ఉమాదేవి, సర్పంచ్ మాలోతు రమేష్ నాయక్, ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : కంటి వెలుగులో రేషన్ డీలర్లు భాగస్వాములు కావాలని యాదగిరిగుట్ట రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మొగిలిపాక రమేష్ కోరారు. యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జకరయ్య, కృష్ణారెడ్డి, ప్రభాకర్, కలీం, శివయ్య, శ్రీనివాస్, స్వామి, కృష్ణయ్య, అజీముద్దీన్, కర్ణాకర్, నర్సుబాయి, గోపాల్, వెంకటేష్, బాలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, సర్పంచ్ ఎడ్ల స్వరూప రాంరెడ్డి, ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.

దాతల సహకారం అభినందనీయం

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. శనివారం బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన కుర్న శాంతాబాయి జ్ఞాపకార్థం ఆమె భర్త భాగయ్య యూపీఎస్, అంగన్ వాడీ పాఠశాలల్లో మొత్తం 80 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్‌గౌడ్, ఎంపీటీసీ అనితా ఈశ్వర్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు పోలగోని వెంకటేష్‌గౌడ్, నాయకులు మోకు మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

గుండాల : మండలంలోని అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని నర్సరీల్లో చేపట్టిన మొక్కల పెంపకం పనులను ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. అనంతరం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతారం గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు దయాకర్‌రెడ్డి, మౌనిక తదితరులు ఉన్నారు.

బిల్లులు ఇప్పించడంలో అధికారుల అశ్రద్ధ

- మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరును నిలదీసిన సభ్యులు



ఎక్సైజ్ అధికారితో మాట్లాడుతున్న ఎంపీటీసీ

ఆత్మకూరు(ఎం) : గ్రామాల్లో ప్రభుత్వం నుంచి మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్‌లకు నోటీసులు ఇస్తున్నారు కానీ, బిల్లులు ఇప్పించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు ఆరోపించారు. శనివారం ఆత్మకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచ్‌లు అధికారుల తీరును నిలదీశారు. మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ విమర్శించారు. సర్పంచ్‌లకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కల్యాణలక్ష్మి చెక్కులు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మండల కేంద్రంలో అధికంగా బెల్టు దుకాణాలు నిర్వహిస్తుండడంతో మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి వాపోయారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికులకు వీలైనంత త్వరగా ఎక్స్‌గ్రేషియా రావడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు కృషి చేయాలని జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా కోరారు. మండలంలోని పల్లెపహాడ్‌లో పల్లె దవాఖానకు డాక్టర్ రెగ్యులర్‌గా విధులకు హాజరు కాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, తహసీల్దార్ జయమ్మ, ఎక్సైజ్ ఎస్ఐ జ్యోతిరెడ్డి, ఏపీఓ రమేష్, ఐబీ ఏఈ వెంకటరమణ, ఏఓ శిల్ప, ఏఈలు ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్, వైద్యాధికారి విలియంకేరి, వెటర్నరీ డాక్టర్ గిరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘానికి రూ.5.80 లక్షల చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న డైరెక్టర్ జూలియన్

మోత్కూరు : మోత్కూరు మండలం పాలడుగు మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ గ్రామ రైతులకు డ్రోన్ యంత్రం కొనుగోలు కోసం మదర్ థెరిస్సా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ ఎస్.జూలియన్ చేతుల మీదుగా రూ.5.80 లక్షల చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతులు అందరూ సమైక్యంగా సొసైటీని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా సొసైటీ సిబ్బంది, మత్స్యగిరి రైతు సొసైటీ అధ్యక్షుడు వల్లపు సైదులు, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, డైరెక్టర్లు ముక్కాముల మచ్చగిరి, సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి, అంతటి వెంకటయ్య, మర్రిపెల్లి యాదయ్య, సంఘం సీఈఓ నర్సింహాచారి, రైతులు కొసన ఉప్పలయ్య, పబ్బు రాజు, అంతటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ స్టాండింగ్ నిబంధనను మార్చొద్దు

రామన్నపేట : గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీల కోసం రూపొందించిన ఐదు సంవత్సరాల లాంగ్‌స్టాండింగ్ నిబంధనను ఎనిమిది సంవత్సరాలకు మార్చే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి సురేష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గీతాస్వరూపరాణి శనివారం ఒక ప్రకటనలో కోరారు. నాలుగు సంవత్సరాలుగా బదిలీలు చేపట్టకుండా తాత్సారం చేయడం ఆందోళనకు గురిచేస్తుందని పేర్కొన్నారు.

రావుల సత్తయ్యకు నివాళి

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావుల సత్తయ్య (97) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు గౌడ్ నాయకులతో కలిసి సత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు ఆదినారాయణ, బూర్గు బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

భువనగిరిటౌన్ : పట్టణంలోని సురేంద్రపురి వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రంలో శనివారం వాసవీ క్లబ్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షుడు మాశెట్టి ఉపేందర్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు సభ్యులుగా ఉంటూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు వాసవీ క్లబ్ సేవలందిస్తున్నదని తెలిపారు. అనంతరం వాసవీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా తాటిపల్లి రవీందర్, కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారి భాస్కర్ ప్రమాణ స్వీకారం చేశారు.

స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

బొమ్మలరామారం : విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బొమ్మలరామారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్, జెడ్పీ హై సూల్‌తో పాటు మాతృశ్రీ హై స్కూల్‌లలో శనివారం వ్యాస రచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభరాణి, వైస్ ప్రిన్సిపాల్ సిల్వేరు మహేష్, మాతృశ్రీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం, ఏబీవీబీ నాయకులు తిర్మల్ రెడ్డి, బేతాల రవి, కర్ణాకర్ పాల్గొన్నారు.